www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 అక్టోబర్ 2025

ఆదాయ వనరుల పెంపుదలకు కృషి

ప్రజాశక్తి - కోటనందూరు

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వనరులను పెంచుకునేందుకు కృషి చేయాలని పట్టణ టిడిపి అధ్యక్షుడు చింతమనేని అబ్బాయి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శుల లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆదాయ వనరుల సమకూర్చుకోవాలని అన్నారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వారి సేవలను గుర్తించి సన్మానించి, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొప్పన రాము, ఎంపిడిఒ కె.సాయినవీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యం పట్టదా..?

- సమ్మె బాటలో పిహెచ్‌సిల వైద్యులు
- ఒపి సేవలు నిలిపివేసి ఆందోళన
- ప్రభుత్వం స్పందించకపోతే ఉధృతం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఒక వైపు ప్రభుత్వ వైద్య రంగాన్ని సర్కారు పిపిపి పద్ధతిలో ప్రైవేటుకు అప్పగించాలని చూస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు అందిస్తున్న వైద్యుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటు రంగం వైపు ఎక్కువగా మొగ్గు చూపిస్తోంది. అందుచేతనే ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా విస్మరిస్తోంది. ఈ నేపథ్యంలోనే పేద, సామాన్య వర్గాల ప్రజారోగ్యాన్ని పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సమస్యల పరిష్కారం కోసం పిహెచ్‌సిల వైద్యులు సమ్మెబాట పట్టారు. అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోని పరిస్థితుల్లో ఒపి సేవలను సైతం నిలిపివేశారు. ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమం ఉధతం చేస్తామంటూ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వైద్యులు హెచ్చరిస్తున్నారు.

కాకినాడ జిల్లాలో 37 పిహెచ్‌సిలు ఉండగా అందులో 104 మంది రెగ్యులర్ వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోజుకు సుమారు 3 వేల మంది సామాన్యులు ఒపి సేవలు పొందుతున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 42 పిహెచ్‌సిలు, 102 మంది రెగ్యులర్ వైద్యులు పని చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 41 పిహెచ్‌సిలు ఉన్నాయి. వీటిలో 82 మంది వైద్యులు పని చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు నిత్యం వీటి ద్వారానే వైద్య సేవలు అందుతున్నాయి.

కాకినాడలోని డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద వైద్యుల ఆందోళన

సాధారణ వైద్య పరీక్షలతో బాటు మాతాశిశుఆరోగ్య సేవలు, టీకాలు వేయడం, కౌన్సెలింగ్, ఆరోగ్య విద్య, చిన్నపాటి శస్త్రచికిత్సలు, సామాజిక ఆరోగ్య కార్యకలాపాలు ఉంటాయి. ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడమే వీటి ప్రధాన లక్ష్యం. పలు పిహెచ్‌సిలలో ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలూ కల్పించకపోయినా వైద్యులు రోగులకు సేవలు అందించడంలో ముందుంటున్నారు. కొన్నేళ్లుగా ఈ వైద్యులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. విధులేని తప్పనిసరి పరిస్థితుల్లో డాక్టర్లు ఆందోళన బాట పట్టారు.

ప్రస్తుతం పిహెచ్‌సి వైద్యులు ఆందోళన బాటలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామంటూ ఈ సందర్భంగా వారు హెచ్చరిస్తున్నారు. సర్వీస్‌లో ఉన్న వైద్యులకు గతంలో 30 శాతం క్లినికల్, 50 శాతం నాన్ క్లినికల్ రిజర్వేషన్ ఉండేదని, జిఒ నంబర్ 85 ద్వారా ఈ కోటాను 15, 30 శాతానికి కుదించివేయడం తగదని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం జిఒ 99 ద్వారా ఆరు బ్రాంచిల నిబంధన తీసుకుని వచ్చిందన్నారు.

దీని ప్రకారం, 15 శాతానికి కుదించిన క్లినికల్ సీట్ల రిజర్వేషన్ రేడియాలజీ, మెడిసిన్, సర్జరీ, పీడియాట్రిక్స్, గైనకాలజీ, అనస్థీషియా బ్రాంచీలకు మాత్రమే వర్తింపజేసిందని తెలిపారు. దీనిపై తామంతా గత కాలంగా ప్రశ్నిస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని విమర్శించారు. ఎంబిబిఎస్ చదివి వైద్యాధికారిగా నియమితులైన వారు పీజీ చదువుకోవడానికి ప్రభుత్వం అనేక షరతులు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.50 లక్షల ష్యూరిటీ ఇవ్వాలని, కనీసం పదేళ్ల ప్రభుత్వ సర్వీసులో అదే హోదాలో పని చేస్తామంటూ బాండ్ రాయాలని చెబుతోందని తెలిపారు.

తప్పనిసరి పరిస్థితుల్లో ఆందోళన బాట

పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎపి పిహెచ్‌సి వైద్యుల సంఘం పిలుపు మేరకు వైద్యులు తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె బాట పట్టారు. దీన్ని దశలవారీగా నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఆందోళనలో భాగంగా రెండు రోజులు నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. అధికారిక వాట్సాప్ గ్రూపుల నుంచి వైదొలిగారు. సోమవారం నుంచి ఒపి సేవలను బహిష్కరించారు. బుధవారం జిల్లా కేంద్రం కాకినాడ డిఎం అండ్ హెచ్ఒ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. 2న విజయవాడకు దీక్షా యాత్ర నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికీ స్పందించకపోతే 3న నిరాహార దీక్షలు చేపడతామని వైద్యులు హెచ్చరించారు.

హామీల అమలు ఏదీ..?

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో పని చేస్తున్న ఎంతో మంది వైద్యాధికారులకు 20 ఏళ్లుగా పదోన్నతులు లేవు. వారికి పదోన్నతులిస్తామని ఎన్నికల వేళ అసోసియేషన్ నాయకులకు కూటమి ప్రభుత్వం హామీని ఇచ్చినా అమలు చేయడం లేదు. సమస్యలపై గడ్డ ఏడాది ఇదే సమయంలో ఆందోళన బాట పట్టగా హామీలు ఇచ్చి మరిచిపోయారు. ఎవ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే ఉన్నతాధికారులు మాపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా మాట్లాడుతున్నారు.

-డాక్టర్ జి.రాజ్ కుమార్ ఎపి పిహెచ్‌సిడిఎ కాకినాడ జిల్లా అధ్యక్షుడు.

పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

మా సమస్యలను అనేకసార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అందుకే దశలవారీగా ఆందోళనలకు రాష్ట్ర సంఘం పిలుపు ఇచ్చింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి సమ్మెబాట పట్టాము. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి లేకపోతే మా ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం.

- డాక్టర్ పి.సందీప్, ఎపి పిహెచ్‌సిడిఎ. కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి.

మా వృత్తిలో ఎదుగదల లేదు

గ్రామీణ ప్రాంతాల్లో అన్ని పిహెచ్‌సిలలో వైద్య సేవలు అందిస్తున్న మేమంతా ప్రభుత్వ తీరుతో ఈ వృత్తిలో ఎటువంటి ఎదుగుదలా లేకుండా ఉన్నాము. కార్పొరేట్ సంస్థలో చేరే ఉద్యోగికి కూడా ఇన్ని కఠిన షరతులు ఉండవు. ప్రభుత్వం విధించిన నిబంధనలను సడలించాలని గత కొన్నేళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి.

- డాక్టర్ మౌనిక, తూరంగి పిహెచ్‌సి వైద్యాధికారి.

డిమాండ్ల సాధన కోసం వైద్యుల నిరసన

ప్రజాశక్తి - కాకినాడ

సీనియర్ డాక్టర్లకు టైం బాండ్ ఉద్యోగోన్నతులు ఇవ్వాలని, జిఒ ఎంఎస్ నెంబర్ 85, 99 లను రద్దు చేయాలని ఎపి ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక జిల్లా డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద వైద్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సందీప్, డాక్టర్ విల్సన్ మాట్లాడారు. తమ డిమాండ్లను వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌కు వారం క్రితమే తెలియచేసినట్లు తెలిపారు. జిఒఎంఎస్ నెంబర్ 85, 99 లను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. పిహెచ్‌సి వైద్యులకు గతంలో మాదిరిగా 30 శాతం పీజీ సర్వీస్ కోటా పునరుద్ధరించాలన్నారు. సీనియర్ డాక్టర్లకు టైమ్ బౌండ్ ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇన్‌క్రిమెంట్స్, సంచార చికిత్స అలవెన్స్ ఇవ్వాలన్నారు. పీజీ కౌన్సెలింగ్‌లో అర్బన్ సర్వీస్, నేటివిటీ సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ప్రభుత్వంతో అనేక చర్చలు జరిగినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పిహెచ్‌సి వైద్యులు అవుట్ పేషెంట్ విధులను బహిష్కరించారని అన్నారు. ప్రభుత్వం నుంచి రాతపూర్వక హామీ ఇచ్చే వరకూ సమ్మె కొనసాగుతుందన్నారు. 3వ తేదీన విజయవాడలో ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నాలో వైద్యులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా, డాక్టర్ మౌనిక, డాక్టర్ పరదేశ్, డాక్టర్ బి.రవికుమార్ పాల్గొన్నారు.

వైసిపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక వైసిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు 'డిజిటల్ బుక్'ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులు, అధికారులు వ్యవహరిస్తున్న తీరును ఆధారాలతో కలిపి డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని సూచించారు. వైసిపి తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ అంశాలపై తగిన చర్యలు తీసుకునేలా పార్టీ అధినేత వైఎస్.జగన్ డిజిటల్ బుక్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రభుత్వం ఎవరినైనా ఇబ్బందులకు గురి చేస్తే వివరాలను ఇందులో నమోదు చేయాలని ఆయన కోరారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఉబా జాన్‌మోజస్, వైసిపి రాష్ట్ర అయ్యారక విభాగం అధ్యక్షుడు అవాల లక్ష్మీనారాయణ, పట్టణ వైసిపి అధ్యక్షుడు పాగా సురేష్‌కుమార్, మండల వైసిపి అధ్యక్షుడు తలారి దొరబాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వైసిపి డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న దవులూరి

బాణసంచా తయారీ కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - కరప

మండలంలోని బాణాసంచా తయారీ కేంద్రాల్లో బుధవారం తహశీల్దార్ టి.దుర్గాప్రసాద్, ఎస్ఐ టి.సునీత తనిఖీలు చేపట్టారు. ఆయా కేంద్రాల నిర్వాహకులకు భద్రతా సూచనలు చేశారు. తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని, అనుమతి లేకుండా బాణాసంచాను తయారు చేయరాదని, ఇసుక, నీరు, ఫస్ట్‌ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలన్నారు.

బాణసంచా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్న సమితి సభ్యులు

మద్యపాన నిషేధమే గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి - పిఠాపురం

దేశంలో మద్యపానంను నిషేధించడం ద్వారానే గాంధీకి ఘన నివాళి అని పలువురు అన్నారు. బుధవారం స్థానిక బంగారం రావిచెట్టు సెంటర్‌లో 'గాంధీ పుట్టిన దేశంలో బ్రాందీ వద్దు' అనే కార్యక్రమాన్ని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ మాట్లాడుతూ గాంధీ స్ఫూర్తితో నేటి తరం మద్యం, మాదకద్రవ్యాలకు స్వయనిషేధం ప్రకటించుకోవాలన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు ముప్పు తెచ్చి మద్యం, మాదకద్రవ్యాలను నేడు ప్రభుత్వాలు ఆదాయవానరులుగా చూస్తున్నాయన్నారు. సంపూర్ణ మద్యపాన వ్యతిరేక ప్రచార ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. సంపూర్ణ మద్యపానం నిషేధమే గాంధీకి ఇచ్చే ఘన నివాళిఅన్నారు. ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచారం కమిటీ సభ్యులు వనపర్తి సూర్యనారాయణ, కరణం విశ్వనాథం, చంటి, లతా రత్నం, సోమరాజు, ప్రసాద్, సిహెచ్.సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా రఘుపతి వెంకటరత్నం నాయుడు జయంతి

ప్రజాశక్తి - కాకినాడ, కాకినాడ రూరల్

ప్రముఖ సంఘసంస్కర్త, విద్యావేత్త రఘుపతి వెంకటరత్నం నాయుడు 163వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక జిల్లా క్రీడా మైదానం వద్ద ఉన్న వెంకటరత్నం నాయుడు విగ్రహానికి ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వాసిరెడ్డి ఏసుదాసు, కాపు సద్భావన సంఘం నాయకులు బసవా ప్రభాకరరావు, చిట్నీడి శ్రీనివాస్, దళిత ఉద్యమ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవిచక్రవర్తి, సీనియర్ నాయకుడు ఐ.ప్రసాదరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్.వర్మ పాల్గొని మాట్లాడారు. మచిలీపట్నంలో పుట్టిన రఘుపతి వెంకటరత్నంనాయుడు 1904లో కాకినాడ వచ్చి పిఆర్ కళాశాల ప్రిన్సిపల్‌గా తొలిసారి స్త్రీలకు ప్రవేశం కల్పించి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఎందరో అనాధలను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించారని, దేవదాసి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. మద్రాసు యూనివర్సిటీ తొలి తెలుగు వైస్ ఛాన్సలర్‌గా కృషి చేసిన ప్రముఖ విద్యా వేత్త, సర్ బిరుదాంకితుడు అని కొనియాడారు. పిఠాపురం మహారాజా విద్యాదానం చేయడంలో రఘుపతి వెంకటరత్నం నాయుడు కృషిని మరువలేమన్నారు. ఆయన ఆశయాల బాటలో యుటిఎఫ్ కేంద్రంగా ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్నం రాజా, అడపా ప్రకాష్‌నాయుడు, గొల్లపల్లి లక్ష్మణరావు, కంచుమర్తి శ్రీనివాస్, సత్యనారాయణ సిద్ధాంతి, యుటిఎఫ్ నాయకులు సిహెచ్. వెంకటరమణ, పెద్దిరాజు, కెఎన్.రాజు, మధుకుమార్, అర్జునరావు, శ్రీనివాసాచార్యులు, సిఐటియు నాయకులు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, రాణి, పలివెల వీరబాబు పాల్గొన్నారు. కాకినాడ రూరల్‌లోని బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆర్‌విఎన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహిత్యవేత్త డాక్టర్ శిరీష మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్నప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, బుద్ధరాజు సత్యనారాయణరాజు రాజా, ఎం.శ్రీరాములు, రేలంగి బాపిరాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, పి.ధర్మచంద్రరాజు, అడబాల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్‌విఎస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆర్‌విఎన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పలుచోట్ల బాలయోగి జయంతి

ప్రజాశక్తి - తాళ్లరేవు, జగ్గంపేట

లోకసభ మాజీ స్పీకర్ జిఎంసి.బాలయోగి జయంతిని మండలంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద టిడిపి మండల అధ్యక్షులు ధూళిపూడి వెంకటరమణ ఆధ్వర్యంలో బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నీలపల్లి జమ్మి చెట్టు సెంటర్ వద్ద చిట్టూరి కలికి మూర్తి ఆధ్వర్యంలో బాలయోగి జయంతిని ఘనంగా నిర్వహించారు. సుంకరపాలెం, బాలయోగి వారధి వద్ద ఉన్న జిఎంసి బాలయోగి విగ్రహానికి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మోపూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో డిసి ఛైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, కూటమి నాయకులు కట్టా త్రిమూర్తులు, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, జక్కల ప్రసాద్ బాబు, పిల్లి సత్తిబాబు, అత్తిలి బాబూరావు, వాడ్రేవు వీరబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, గంజాసూరిబాబు, తదితరులు పాల్గొన్నారు. జగ్గంపేటలోని అంబేద్కర్ నగర్‌లో బాలయోగి జయంతిని ఘనంగా నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాండ్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పీల మహేష్, రాయి సాయి పాల్గొన్నారు.

జగ్గంపేటలో నివాళులర్పిస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు నవీన్

కార్టూ'నిజం'



వృద్ధుల అనుభవాలు సమాజానికి సంపద

జిల్లాలో పలు చోట్ల ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ రూరల్ వయోవృద్ధుల అనుభవం వెలకట్టలేనిదని వారి అనుభవాలు సమాజానికి సంపద వంటివని ఎంఎల్ఎ పంతం నానాజీ అన్నారు. బుధవారం రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీ లయన్స్ క్లబ్ హాలులో వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలను గౌరవించడం, ఆత్మీయంగా ఆదరించడం మన సంస్కృతిలో భాగమన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎవై.శ్రీనివాస్, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ వైడి.రామారావు మాట్లాడారు. సంక్షేమ సంఘం తరఫున ప్రభుత్వానికి నివేదించాలంటూ వినతి పత్రాన్ని ఎంఎల్ఎ పంతం నానాజీకి సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి అడబాల రత్నప్రసాద్ అందజేశారు. అనంతరం ఎంఎల్ఎను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు సేవలు అందిస్తున్న డాక్టర్ చల్లా భావతేజ, వైడి.రామారావు, కర్రి బామిరెడ్డి, ఎం.వరలక్ష్మి, వై.సుబ్బారావుచౌదరి, కెవి.రమణ రావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌వి.రమణమూర్తి, కృష్ణమూర్తి, వీరభద్రస్వామి, ఎం.భాస్కర్ రావు, సూర్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనం వద్ద వృద్ధుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్షులు తోలేటి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. వృద్ధులకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్స్, పండ్లు పంపిణి చేశారు. సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మంచాల మల్లేశ్వర రావు, సంఘీయులు రెడ్డి సుబ్బారాయుడు, లక్ష్మీనారాయణ, మార్నీడి సత్యనారాయణ, బొండా సోమరాజు, గొట్టుముక్కల పాపరాజు, బురాన్ సాహెబ్ పాల్గొన్నారు. **పెద్దాపురం** రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.శ్రీరమణి, పెద్దాపురం, కాకినాడ వయోవృద్ధుల సంఘాల అధ్యక్షులు బి.సూర్యనారాయణ మూర్తి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాఖ సహాయ సంచాలకులు ఎవై.శ్రీనివాసు, ఆర్ఎస్.సుధాకర్, ఎం.భాస్కరరావు, టి.శివాజీ, వి.ప్రసాద్, రఘు, వేదుల శ్యామల, కె.సుధాకర్, టి. సత్యనారాయణ, వివి చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు. **ఏలేశ్వరం** స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో వృద్ధుల దినోత్సవం జరిగింది. సంఘం అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో పలువురు వృద్ధులకు దుప్పట్లు, పౌష్టికాహారం అందజేశారు. సంఘం గౌరవ అధ్యక్షులు ఉద్దగిరి సోమరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎబివి.ప్రసాద్, కోశాధికారి మజ్జి తాతారావు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎండి ఇబ్రహీం ఖాన్, విఎస్.ఆస్మాండ్, జహరుద్దీన్, సాంబశివరావు, జోగిరాజు, విల్సన్‌బాబు, పుల్లయ్య పాల్గొన్నారు.

కాకినాడ రూరల్‌లో వైద్యుడిని సత్కరిస్తున్న ఎంఎల్ఎ నానాజీ

ఘనంగా రక్తదాతల దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవాన్ని ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి.కృష్ణమోహన్ మానవ జీవితంలో రక్తం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాలు, శస్త్ర చికిత్సలు, కొన్ని అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే వారికి రక్తం అవసరం అవుతుందన్నారు. ప్రాణాలను కాపాడటంలో స్వచ్ఛంద రక్తదాతలది అమూల్యమైన పాత్ర అని అన్నారు. మూడు నెలల కొకసారి రక్తదానం చేయవచ్చన్నారు. ఇప్పటి వరకూ తాను 119 సార్లు రక్తదానం చేశానని కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాతలు కృష్ణమోహన్, ఐరెడ్డి తాతీలు, గుండాబత్తుల రవికిషోర్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యనమల రామం, సుంకర రామకృష్ణ, కొనగళ్ళ పరశురాముడు, సత్యనారాయణ, పి.ధర్మచంద్రరాజు పాల్గొన్నారు.

రక్తదాతలను సత్కరిస్తున్న నిర్వాహకులు

ఘనంగా చినరాజప్ప పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - సామర్లకోట

ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పనసపాడు గ్రామంలో సర్పంచ్ చీకట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, గ్రామస్తులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేశారు. హుస్సేన్‌పురం గ్రామంలో పింఛన్‌దారుల సమక్షంలో గ్రామ టిడిపి అధ్యక్షులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో చినరాజప్ప పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.

కేక్‌ను కట్ చేస్తున్న టిడిపి శ్రేణులు

విధి నిర్వహణలో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

భవన నిర్మాణ కార్మికులు పనిలో అప్రమత్తంగా ఉండాలని పాండవగిరి పెయింటింగ్ అధ్యక్షులు వడ్డి సత్యనారాయణ అన్నారు. పెద్దాపురం పాండవగిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనిలో జాగ్రత్త వహించాలని కోరారు. ప్రమాదాలకు గురివుతున్న కార్మికులను కనీసం ప్రభుత్వం గుర్తించడం లేదని, నష్టపరిహారం ఇవ్వడం లేదని అన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు నీలం శ్రీను, కోశాధికారి కరణం అప్పన్న, కార్యదర్శి యాసలపు మహేష్, అలీ, చందు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన కార్మికులు

నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

గాడిమొగ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం నిబంధనలకు వ్యతిరేకంగా ఖర్చు చేసి నిధులు దుర్వినియోగం చేస్తున్నారని గ్రామానికి చెందిన సంగాడి ధర్మారావు ఆరోపించారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్‌కు బుధవారం ఫిర్యాదు చేసినట్లు ఆయన మీడియాకు తెలిపారు. వివాదంలో ఉన్న పనులకు చట్టబద్ధ అనుమతులు లేకుండా ఇటీవల పనులు ప్రారంభం చేయడంపై విచారణ చేయాలని ఆయన కోరారు.

జెసికి వినతిపత్రం ఇస్తున్న ధర్మారావు

మతుకుమిల్లి, అండ్రంగి గ్రామాల్లో వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - కాజులూరు

స్వస్థ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మతుకుమిల్లి, అండ్రంగి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పెట్ట వీరనాయుడు, పెద్దిరెడ్డి సుజాత పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరాల్లో వైద్యులు సౌజన్య, శ్రేయ, సుప్రియ, స్వాతి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

అక్షర ఆంధ్రపై శిక్షణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గొల్లవిల్లి నిమ్మకాయల చిన రాజప్ప కళ్యాణ మండపంలో బుధవారం జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అక్షర ఆంధ్రా (ఉల్లాస్) కార్యక్రమంపై ఉపాధి మహిళా కూలీలు, డ్వాక్రా సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆక్వా అభివృద్ధి కమిటీ డైరెక్టర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలన్నదే ప్రభుత్వ ఆలోచనని అన్నారు. ఉపాధి మహిళా కూలీలు డ్వాక్రా సంఘాల మహిళలకు క్రియాత్మక, ఆర్థిక, డిజిటల్ అక్షరా స్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భ ంగా అక్షర ఆంధ్రా పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అక్షర ఆంధ్రా నోడల్ అధికారి జి.విజయ్ భాస్కరరావు, ఎంపిడిఒ ,డి.కష్ణ,ఉపాధి ఎపిఒ,ఎం. వీరబాబు, వెలుగు ఎపిఎం అయితాబత్తుల సురేంద్ర, వాలంటరీ టీచర్స్,ఉపాధి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కొత్తపేట

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు.మందపల్లి గ్రామం లో మందపల్లి వంతెన నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన రహదారిని ఎంపీ హరీష్ మాదుర్‌తో కలిసి ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ బండారు మాట్లాడుతూ మందపల్లి ఆల యానికి నడిచి వెళ్లే యాత్రికులకు గ్రామ ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణంతో ఎంతో ప్రయో జనం కలుగుతుందన్నారు. గతంలో వారు పడిన ఇబ్బందులు తొలగిపోతాయని అన్నా రు. మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి జయం తి రోజున ఈ రోడ్డు ప్రారంభోత్సవం జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామ కృష్ణ, కెవి.సత్యనారాయణ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఎస్‌సిలో విజేతలకు సన్మానం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలంలోని తానేలంక పంచాయతీ పరిధిలోని స్థానిక సొసైటీ కార్యాలయం నందు బుధవారం మెగా డిఎస్‌సిలో ఎంపికైన అభ్యర్థులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపా ధ్యాయ నియా మక పత్రాలు అందుకున్న కడలి బాలాజీ (ఇంగ్లిష్‌స్కూల్ అసిస్టెంట్, ముమ్మిడివరం), కె.పెద్దిరాజు (సోషల్‌స్టడీస్ స్కూల్ అసిస్టెంట్, కందికుప్ప), డి.సంధ్యా ప్రియ (ఎస్‌జిటి, అయినాపురం), పి.సాయి లక్ష్మి (ఎస్‌జిటి, అయినాపురం), జి.హరికదేవి (ఎస్‌జిటి, సిహెచ్.గున్నెపల్లి), ఆర్.పార్వతిదేవి (ఫిజికల్ ఎడ్యుకేషన్, ముమ్మిడివరం)లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ సుబ్బరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డిఎస్‌సి నిర్వహించి, నియామక పత్రాలు ఇచ్చి మాట నిలుపు కుందన్నారు.

జిఎస్‌టి తగ్గింపుతో అందరికీ మేలు

జిఎస్‌టి తగ్గింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, ర్యాలీలు జరిగాయి. వివిధ ప్రభుత్వ శాఖల వారీగా ఈ అవగాహనా కార్యక్రమాలు సాగాయి.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ జిఎస్‌టి తగ్గింపు వల్ల ఆక్వా రైతులకు సీడు, మేత, రసాయనాలు కొనుగోలుపై రాయితీ లభిస్తుందని జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు అన్నారు. బుధవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో 'సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్'పై జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గింపు వల్ల ఆక్వా రైతులకు సీడు, మేత, రసాయనాలు కొనుగోలుపై రాయితీ లభిస్తుందని, చేపలు చెరువుల ద్వారా పెంచే మత్స్యకారులకు ఉత్పత్తి వ్యయం తగ్గుతుందని అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మి మాట్లాడుతూ ఎక్కడైనా షాపు యజమానులు జిఎస్‌టి తగ్గింపు అమలు చేయకపోతే తమ శాఖకు చెందిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పిటీషన్ దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షుడు బలసాడి రంగారావు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు శ్రావణి, కరుణాకర్ రావు, లావణ్య, మత్స్య అభివృద్ధి అధికారి నూకరాజు, ఉమామహేశ్వరరావు, మధుబాబు పాల్గొన్నారు.

కాకినాడలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న కృష్ణారావు

గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు ఆర్ఎస్‌కెలో 'జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్' పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి టివి.సునీల్, ఎంపిడిఒ ఎస్.సాలెట్ రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కెవివి.సత్యనారాయణ, జిఎస్‌టి పర్యవేక్షకులు ఎ.కోటిబాబు, ఎపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ, ఆర్ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు. **కాజులూరు** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిఎస్‌టి తగ్గింపుపై ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిడిఒ జె.రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ఈశ్వరి, ఎపిఒ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** మండలంలోని లింగంపర్తిలో జిఎస్‌టి తగ్గుదలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.రవికుమార్‌వర్మ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారి దివ్యశ్రీ, గ్రామ కార్యదర్శి సత్యనారాయణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గంపేట** జిఎస్‌టి తగ్గింపుపై జగ్గంపేటలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాంద్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పీల మహేష్, రాయి సాయి పాల్గొన్నారు. **కరప** స్థానిక ఆర్ఎస్‌కెలో జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ కె.బాబూరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు సైనవరపు భవానిశంకర్, మండల వ్యవసాయ అధికారి ఇమిడిశెట్టి సత్య, జనసేన నాయకులు బండారు మురళీ, బోగిరెడ్డి గంగాధర్, వ్యవసాయ అధికారి కష్ణ పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఆర్ఎఒతో మాట్లాడుతున్న నాయుడు, పిల్లి బోస్, శ్రీనివాస్ అశోక్

ఢిల్లీ స్థాయి పోరాటం తప్పదు

ప్రజాశక్తి - యానాం

రీజెన్సీ పునరుద్ధరణకు అవసరమైన సహజ వాయువును సాధించేందుకు ఢిల్లీ స్థాయి పోరాటం తప్పదని రీజెన్సీ సిరామిక్స్ టైల్స్ పరిశ్రమ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ జిఎన్.నాయుడు అన్నారు. బుధవారం రీజెన్సీ విశ్రాంతి భవనంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పుదుచ్చేరి, ఆంధ్రా ప్రభుత్వాల సహకారంతో ఎంపిల బృందం ప్రధానమంత్రి మోడీని కలిసి రీజెన్సీపై చర్చించేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని, దీనికి ప్రజల సహకారం అవసరమని అన్నారు. ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి పరిశ్రమల ప్రగతితోనే ముడిపడివుందని, రీజెన్సీ పునరుద్ధరణ ద్వారానే యానాంకు పూర్వవైభవం సాధ్యమని అన్నారు. దీనికోసం ఎంతటి స్థాయికైనా వెళ్లడానికి ప్రజలు సిద్ధపడాలని, రీజన్సీ యాజమాన్యం సర్వదా ముందడుగు వేస్తూనే ఉంటుందన్నారు. ప్రభుత్వాల సహకారం అత్యంత అవసరమని అన్నారు. అమలాపురం, కాకినాడ, గుంటూరు, శ్రీకాకుళం, విజయవాడ, రాజమహేంద్రవరం, పుదుచ్చేరి ఎంపిలు, రాజ్యసభ ఎంపి సుభాష్ చంద్రబోస్ సైతం రీజెన్సీ సమస్య సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు, ఆంధ్రా సిఎం చంద్రబాబునాయుడు, పుదుచ్చేరి సిఎం రంగస్వామి దృష్టికి రీజెన్సీ సమస్యపై స్వయంగా కలిసి నివేదించడం జరిగిందని తెలిపారు. రీజెన్సీ విధ్వంసమై 13 ఏళ్లు గడిచినా సిబిఐ నిగ్గు తేల్చలేదని, దీనికోసం అత్యున్నత స్థాయి వరకు వెళ్లడానికి న్యాయం కోసం చట్టాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. కార్మికుల కోసం కోట్లాది రూపాయాలు వెచ్చించి 25 ఎకరాల్లో 665 మందికి ఇళ్ల స్థలాలు సర్వం సిద్ధం చేశామని, కార్మికులు ముందుకు రావాలని కోరారు. రీజెన్సీకి సహజ వాయువు కోసం ఎన్నికోట్లు అయ్యినా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ముందుకు రావాలని కోరారు. అనంతరం జిఎన్.నాయుడు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌లు ఆర్ఎఒ అంకిత్‌కుమార్‌ను కలిశారు.

పారిశుధ్య కార్మికుల సన్మానం

ప్రజాశక్తి - కరప

స్థానిక పంచాయితీ పరిధిలో బుధవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. వారికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సలాది శ్రీనివాసరావు, సర్పంచ్ సాదె ఆశాజ్యోతి, పంచాయతీ కార్యదర్శి నిర్మలాదేవి, జనసేన నాయకులు భోగిరెడ్డి గంగాధర్, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ, టిడిపి నాయకులు దేవు వెంకన్న, పేపకాయల పవన్‌కుమార్ పాల్గొన్నారు.

కార్మికులను సత్కరిస్తున్న అధికారులు

ఘనంగా బోనాల జాతర

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని కెఇ.చిన్నపాలెం గ్రామంలో వైసిపి అధికారి ప్రతినిధి లాలం బాబ్జి ఆధ్వర్యంలో దుర్గా పరమేశ్వరి ఆలయంలో బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలతో బోనాలను తల మీద పెట్టుకుని ప్రదర్శనగా అమ్మవారికి భోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లాలం జమీలు, సర్పంచ్ గుడ్ల సత్తిబాబు, వైసిపి ఎస్‌సి సెల్ మండల కన్వీనర్ బండి నానిబాబు, నాయకులు, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

నేడు మాంసాహారం నిషేధం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

గాంధీ జయంతి సందర్భంగా గురువారం పట్టణ పరిధిలో మాంసాహారాలు నిషేధిస్తున్నట్లు కమిషనర్ ఎన్.కనకారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గాంధీ, శాస్త్రిలకు గణిత చదరాలతో నివాళి

49	30	41	36
40	37	48	31
34	39	32	51
33	50	35	38

ప్రజాశక్తి - సామర్లకోట

మహాత్మగాంధీ 156వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి 121వ జయంతి సందర్భంగా బాలగణితావధాని తోటకూర విఎస్ఎస్.సాయివంశీ గణిత చదరాల రూపంలో నివాళులు అర్పించారు. పలు రకాల గణిత చదరాలను రూపొం దించారు. వాటిలో అడ్డ వరుసలు, నిలువు వరుసలు, కర్ణాల మొత్తాలు అన్ని దిశలా 156 వచ్చేలా గాంధీకి, 121 వచ్చేలా శాస్త్రికి నివాళులర్పించారు. విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి పెంచేందుకు ఈ ప్రయత్నం ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు

41	21	32	27
31	28	40	22
25	30	23	43
24	42	26	29

జట్టు వర్కర్స్ యూనియన్ నేత ముమ్మన మృతి

ప్రజాశక్తి -పెద్దాపురం

పెద్దాపురం జట్టు వర్కర్స్ యూనియన్ నాయకుడు ముమ్మన సత్యనారాయణ(70) బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇంటి వద్దే వైద్యం తీసుకుంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జట్టు వర్కర్స్ యూనియన్ నాయకులుగా అధ్యక్షునిగా వివిధ సేవలు అందించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారు. అయన మృతికి వైసిపి నాయకులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, తూర్పు కాపుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ గెడ్డం పెద్దకాపు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, ప్రజానాట్య మండలి నాయకులు రొంగల వీర్రాజు, దారపురెడ్డి సత్యనారాయణ, నీలం శ్రీను, వర్తక సంఘం నాయకులు మట్టే శీను బాబు, కాపుగంటి కిషోర్, జట్టు వర్కర్స్ యూనియన్ నాయకుడు బొట్ట త్రిమూర్తులు, గోకేడ సత్తిబాబు, జనసేన నాయకులు బొబ్బిలి శెట్టి గున్ని, కో ఆప్షన్ కౌన్సిలర్ వాసంశెట్టి గంగ తదితరులు సంతాపం తెలిపారు.

దస్తావేజులు పోయినది

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామం, నాయుడు వీధి, డో.నెం.2-153/డి కాపురస్తులు సంకబత్తుల కాటంస్వామి గారి భార్య **సంకబత్తుల రేణుకదేవి** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు తాలూకు ఆస్తి అనగా ప్రత్తిపాడు మండలం, యర్రవరం గ్రామం నందు సర్వే నెం.8లో గల భూమి నా క్లయింటు తన తల్లిగారు దేశలంక నాగమణిగారు వ్రాయించి ఇచ్చిన య.3.00 భూమికి సంబంధించిన ది.17-11-2007 తేదీగల దానపట్టా దస్తావేజు నెం.**3296/2007** (SRO ప్రత్తిపాడు)ను మరియు నా క్లయింటు తండ్రిగారు దేసలంక మూలయ్య గారు వ్రాయించి ఇచ్చిన య.2.00 భూమికి సంబంధించిన ది.17-11-2007 తేదీగల దానపట్టా దస్తావేజు నెం.**3297/2007** (SRO ప్రత్తిపాడు) గల దస్తావేజులను బ్యాగ్‌లో పెట్టుకొని నా క్లయింటు ది.26-09-2025వ తేదీన కాకినాడ రూరల్ మండలం, సర్పవరం రిజిస్ట్రారు వారి ఆఫీసుకు తీసుకొని వెళ్ళుచుండగా సర్పవరం జంక్షన్ వద్ద గల జిరాక్స్ తీయించుకునే నిమిత్తం చూసుకొనేసరికి పైన ఉదహరించిన రెండు ఒరిజినల్ దస్తావేజులు ఎక్కడో పడిపోయినవి. ఎంత వెతికినను కనిపించలేదు.

కావున ఎవరికైన పైన తెల్పిన రెండు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన యెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రసుకు గాని తెలియజేయగలరు.

కూన వెంకట్రావు, అడ్వకేట్
డో.నెం.2-7, అరవింద్ నగర్, పండూరు జంక్షన్,
కాకినాడ రూరల్ మండలం, సెల్: 9553341177

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

బండారులంకలో పింఛన్ల పంపిణీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - యంత్రాంగం

లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. జిల్లాలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం సామాజిక భద్రతకు భరోసాగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. బుధవారం బండారులంక గ్రామం నందు సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ప్రక్రియలో కలెక్టర్ ఆర్.ుహేష్ కుమార్, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సాయినాథ్ జై చంద్ర గాంధీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు భరోసాగా నిలుస్తున్నాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం ద్రాక్షారామ, అన్నయ పేట, లోని పలువురు వద్దులకు ఆయన స్వయంగా పింఛన్లు అందజేశారు. అదేవిధంగా పట్నంలోని పలు వార్డుల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, మార్కెట్‌యార్డ్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, గడి గోవిందు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మూలస్థానంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆలమూరు మండలం టిడిపి అధ్యక్షులు ఈదల సత్తిబాబు, సర్పంచ్ లంక వరప్రసాదరావు పాల్గొని స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లను అంద జేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గానుగుల చిన్న, ఆకుల సత్యనారాయణ, ఉప్పు లూరి సత్తిపండు, ఇళ్ల శేషాద్రి, బోడపాటి మారుతి, వెత్సా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** మండల కేంద్రం ఆత్రేయపురంలో వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కుసంపూడి రామకృష్ణ రాజు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. **అమలాపురం:** బోడసకుర్రు టిడ్కో గృహాలలోని పింఛన్ లబ్ధిదారులకు టిడ్కో వసతి గృహాల వద్దనే పింఛన్లను పంపిణీ చేశామని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో గల నూతనంగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్య క్రమంలో ఎంపిటిసి సభ్యురాలు దొమ్మేటి శ్రీ శాంతి భవాని, పాలకవర్గ సభ్యులు అడపా శ్రీను, అయిల వెంకట నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్య క్షుడు ముత్యాల బాబి, రొక్కల నాగేశ్వరరావు, పంచా యతీ కార్యదర్శి బి.ఆదిశంకరం తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్

మూలస్థానం గ్రామంలో లబ్ధిదారునికి పింఛన్ అందజేత

లింకు దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన తెలంగాణా స్టేట్, సికింద్రాబాద్, కవాడిగుడ, డో.నెం.1-4-27/71/193, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, పెనుమర్తి గ్రామ కాపురస్తులు పులవర్తి శేషసాయి గంగరాజు గారి కుమార్తె మరియు గంగిశెట్టి భార్గవ్ కృష్ణ గారి భార్య **గంగిశెట్టి (పులవర్తి) రమ్యకిరణ్** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ఆస్తి అనగా ది.02-06-2010 సం॥రం తేదీన సామర్లకోట సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో నా క్లయింటు కాకినాడ కాపురస్తులు ముత్తా సూర్యనారాయణ గారి కుమారుడు ముత్తా వెంకట మారుతీ మల్లేశ్వర సర్వారాయుడు గారి నుండి దఖలుపడిన సర్వే నెం.27/10రు, పర్మితి 267 చ॥గ॥లు, దస్తావేజు నెం.238/2010, దస్తావేజు నెం.239/2010లకు సంబంధించిన లింకు దస్తావేజులు ది.04-02-1992న సామర్లకోట సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.**283/1992**, దస్తావేజు నెం.**284/1992**లు జిరాక్స్ నిమిత్తం ది.15-09-2025వ తేదీన పెనుమర్తిలో గల మా క్లయింటు ఇంటి నుండి తిమ్మాపురం వచ్చే దారి మార్గంలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనను దొరికిన యెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రసునకు గాని తెలియజేయగలరు. ఈ ఆస్తిపై బ్యాంకు లోన్లు గాని, తనఖాలు గాని లేవు.

దండంగి రామారావు
అడ్వకేటు, తిమ్మాపురం, సెల్: 9912619911

SUMMONS

(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE: KAKINADA
O.S.No.55/2025

Between :
Kovvuri Madhan Mohan Reddy ..Plaintiff
and
Karri Veera RaghavaReddy And Others ...Defendants

To,
Karri Chandra Sekhara Reddy, S/o.Karri Vani, Age: 45 years, Private Job, R/o.Door No.59-19-11/3, Pastorpeta, Kakinada - 533002.
(Defendant No.7)

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **27-10-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:22-09-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - అయినవిల్లి

గోదావరిలో వరద నీటి మట్టాలు పెరుగు తున్న దష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. కొత్తపేట ఆర్‌డిఒ. శ్రీకర్‌తో కలిసి కొత్తపేట మండలం, అయినవిల్లి లంక గ్రామంలోని తొగరాపాయ వంతెన వద్ద ఉన్న వరద ప్రభావిత ప్రాంతాన్ని కలెక్టర్ బుధ వారం పరిశీలించారు. వరద నీటి మట్టాలు పెరుగు తున్న కారణంగా తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపిడిఓ, ఎఇఇ (ఇరిగేషన్) అయినవిల్లి రెవెన్యూ, వైద్య, పోలీసు, పంచాయతీ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహా యం అందించాలని సూచించారు. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికా రులకు ఆదేశించారు. అవసరమైన రెస్క్యూ మరియు సహాయక బందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

లంక గ్రామాలకు స్తంభించిన రవాణా వ్యవస్థ

మామిడికుదురు: గోదావరి వరద ఉధృతి పెరగడంతో గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు జలదిగ్బం ధంలో చిక్కుకొని బుధవారం రవాణా వ్యవస్థ సంభవించి పోయింది. బుధవారం అప్పనపల్లి కాజ్ వే పై నాలుగు అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తుం డడంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు. లంక గ్రామాలలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉండడంతో రాకపోకలు సాధించేందుకు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. అప్పనపల్లి బాలబాలాజీ స్నానఘట్టములో అమృత లింగేశ్వర స్వామి విగ్రహం పూర్తిగా, గరుత్మంతుడు విగ్రహం 3 వంతుల పైగా మునిగిపోయింది. బాడవలు కనకదుర్గమ్మ వారి ఆలయ ప్రాంగణం వరద నీరు చుట్టుముట్టుంది.

గోదావరి ఉగ్రరూపం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, కొవ్వూరు

గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి 12.59 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడంతో లంక గ్రామాల్లోని ప్రజలు బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. నాలుగు రోజులుగా గోదావరి నదీ పరీవాహక ప్రాంత ప్రజలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న విషయం విదితమే. బుధవారం అదే ఒరవడి కొనసాగింది. భద్రాచలం వద్ద బుధవారం మధ్యాహ్నం 12.00 గంటలకు 44.80 అడుగుల నీటిమట్టం నమోదయ్యింది. అక్కడ 24 గంటల క్రితం 43 అడుగులు నమోదైన విషయం విదితమే. స్వల్పంగా నీటిమట్టం పెరిగింది. ప్రస్తుతం మొదటిప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతి కొనసాగడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పు గోదావరి, కోనసీమలోని పరీవాహక ప్రాంతాల్లో ప్రమాద ఘంటికలు మోగుతూనే ఉన్నాయి. భద్రాచలం నుంచి వస్తున్న ప్రవాహాన్ని అంచనా వేసుకుని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద బ్యారేజీ వద్ద బుధవారం సాయంత్రం 3 గంటలకు 13.60అడుగుల నీటిమట్టం నమోదైంది. 24 గంటల క్రితం ఇక్కడ 12.20 అడుగుల నీటిమట్టం నమోదైన విషయం విధితమే. 13.75 అడుగుల నీటిమట్టం చేరితే అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. కాటన్ బ్యారేజీలో వద్ద 175 గేట్ల ద్వారా 12.59 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రానికి విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి కొనసాగే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు 13,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రాజమహేంద్రవరంలోని పాత బ్రిడ్జి వద్ద 15.21 మీటర్ల నీటి మట్టం ఉంది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోదావరి వరద నీరు పోటెత్తుతుండటంతో వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇప్పటికే 36 లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉంది. పలు కాజ్‌వేలు నీట మునగడంతో పడవలపైనే ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలో మామిడికుదురు మండలం అప్పనపల్లి, బి.దొడ్డవరం, పెదపట్నంలంక, అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం, మూలపాలెం, కొందుకుదురు, అయినవిల్లిలంక, పల్లపులంక, శానపల్లిలంక, అద్దంకి వారిలంక, పి.గన్నవరం మండలం శివాయలంక, గంటిపెదపూడి లంక, అరిగెలవారిలంక, ఊడిమూడిలంక, బూరుగులంక, పెదపట్నం తదితర లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉంది.

చేనేత బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రిలే దీక్ష శిబిరంలో నినదిస్తున్న చేనేతకారులు

చేనేత బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధ వారం నాలుగవ రోజుకు చేరింది. కపిలేశ్వరపురం మండలం అంగర శ్రీ గణపతి చేనేత సహకార సొసైటీ వద్ద పారిశ్రామిక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే దీక్షలో చేనేత సంఘ నాయకులు శలా సుబ్రహ్మణ్యం , శలా వీర్రాజు బల్లా కోటేశ్వరరావు మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ 26వ తేదీ నాటికి సుమారుగా రూ.3.85కోట్లు ప్రభుత్వం నుంచి బకాయిలు రావలసి ఉన్నాయని తెలిపారు. ఎన్ డిఎ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటిం చిన ప్రకారం ఏడాదికి రూ.25 వేల సాయం, హ్యాండ్ లూమ్‌కి 200 యూనిట్లు కి ఉచిత విద్యుత్ సరఫరా వంటి హామీలు ఇంత వరకు అమలు చేయలేద న్నారు. తమకు రావలసిన బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసన దీక్షలో పాల్గొన్న వారికి పలువురు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్ర మంలో కట్టా రామారావు, శలా వీర్రాజు, శలాలోకేశ్వరరావు, శలా కోటేశ్వరరావు, మత్స వీర గణేశ్వర రావు, తెలు సత్యనారాయణ, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

31వ తేదీ వరకూ సెక్షన్ 30 అమలు

ప్రజాశక్తి - మండపేట

ఈ నెల 1నుంచి 31 వరకు సెక్షన్ అమలులో ఉందని డిఎస్‌పి బి.రఘువీర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ రామ చంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న రామచంద్రపురం, ద్రాక్షా రామ, పామర్రు, మండపేట టౌన్, మండపేట రూరల్, అంగర, రాయవరం పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 యాక్ట్ అమల్లో ఉంచుతున్నట్లు తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా సభ లు, సమావేశాలు, ర్యాలీలు,ఊరేగింపులు వంటివి నిర్వహించరాదని ఆయన తెలిపారు. సభలు, సమావేశాలు అవసరం అనుకుంటే రామచంద్రపురంలోని తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.


డిఎస్‌పి రఘువీర్

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
I.A. No. 1627/2024 in **O.S. No. 30/2024**

Between:
సురవరపు నిర్మల మరియు వగయిరాలు -పిటీషనర్లు/వాదులు
AND
మల్లిశెట్టి శేఖర్‌కుమార్ మరియు వగయిరాలు -రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

4వ రెస్పాండెంటు: గుత్తుర్తి నూకరాజు, తండ్రి: వెంకట రమణ, వయస్సు 44 సం॥లు, వ్యాపారము, డోర్ నెం. 4-1-78, సాలిపేట, పిఠాపురం, పిఠాపురం మండలం.

పై నెంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంటునకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక బుద్ధిపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. సదరు 4వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం ది. **13-10-2025వ సం॥ తేదీకి వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఎన్.రామదాసు
పిటీషనరు తరపు అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848012195

దస్తావేజు పడిపోయినది

పశ్చిమగోదావరి జిల్లా, పెరవలి మండలం, పిట్టల వేమవరం గ్రామమునకు చెందిన లేటు **గుత్తుల సూర్యనారాయణ,** తండ్రి: పల్లంశెట్టి, వీరి భార్య రామలక్ష్మి, వీరి కుమారులు సత్యనారాయణ ప్రసాద్, లేటు శ్రీనివాసరావు గార్లకు చెందిన **ఒరిజినల్ దస్తావేజు నెంబరు 2128/1985, Dt. 17-9-1985,** పెనుగొండ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టరు కాబడిన **ది. 28-9-2025వ తేదీన** రాజమండ్రి కంబాల చెరువు సెంటర్ నుండి శేషయ్యమెట్ట వస్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

జి.ఎస్.ప్రసాద్, అడ్వకేట్,
డో.నెం. 12-1-17, శేషయ్య మెట్ట, నల్లా చానెల్ వద్ద,
రాజమండ్రి, సెల్: 6304188369

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P.No.218/2023, O.S.No.242/ 2019

Between:
Polisetti Srinivasulu ...DHr
and
1) Vasamsetti Sreenubabu
2) Smt. Vasamsetti Lakshmi ...JDrs

పై నెంబరు అమలు గ్రంథములో JDrs వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.**17-10-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: East Godavari District, Kakinada Urban Mandal, Kakinada city, Kakinada Corporation area, Municipal Ward No.12, Block No.18, Ragampeta, Jamivari Sandhu, an extent of 216.72 sq.yds. or 181.20 sq.mtrs. Out of which joint undivided ½ share comes to 108.36 sq.yds. in which Assessment No.1060012866, D.No.18-4-9, Madrasu Terraced Daba situated within the following boundaries:
East: 47.0 ft. or 14.43 mtrs. - Property of others, **West:** 47.0 ft. or 14.43 mtrs. - Propoerty belongs to Pampana Sai Kumar garu, **North:** 41.0 ft. or 12.49 mtrs. - Property belongs to Pampana Suresh Kumar garu, **South:** 42.0 ft. or 12.80 mtrs. - Jamivari Sandu alias Rajamargam.
With all easementary rights.
DHr Value: Rs.23,00,000/-
Amin Value: Rs.33,50,800/-, JDr Value: Not given

పితాని శ్రీనివాసరావు
అడ్వకేట్, M.R.O. ఆఫీసు వెనుక వీధి
కాకినాడ, సెల్: 9440614459